క్లుప్తంగా

భగీరథమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే



అందలాపల్లి భగీరథమ్మ వారి సన్నిధిలో ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

అచ్యుతాపురం(అనకాపల్లి): యలమంచిలి ఎమ్మెల్యే రమణమూర్తిరాజు శుక్రవారం కొండ కర్ల–అందలాపల్లి భగీరథమ్మ వారిని దర్శించు కున్నారు. డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార వర్మ, జెడ్పీటీసీ లాలం రాంబాబు, కో–ఆప్షన్ జడ్పీటీసీ నర్మాల కుమార్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి పిన్నంరాజు వాసు, మండల వైఎస్సార్‌సీపీ నాయకుడు కోన బుజ్జి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం



చెట్టును ఢీకొన్న కారు

కోటవురట్ల: కారు నడుపుతూ కునుకు తీసిన ఇద్దరు భవానీమాలధారులు పెద్ద ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. రాట్నాలపాలెంలో ఓ కారు వేగంగా వచ్చి రోడ్డు పక్కనే ఉన్న పెద్ద చెట్టును ఢీకొట్టింది. ఆ ఘటనతో స్థానికులు హడలెత్తిపోయి కారు దగ్గరకు పరుగులు తీశారు. చెట్టును ఢీకొన్న కారు ముందు భాగం నుజ్జు కాగా కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు భవానీలు ఒక్క గాయం లేకుండా బయటపడ్డారు. కొత్తకోట నుంచి అడ్డురోడ్డు వెళుతుండగా రాట్నాలపాలెం వచ్చేసరికి చిన్న కునుకుపాటుకు గురయ్యారు. ఒక్క క్షణంలో వెళ్లి చెట్టును ఢీకొట్టారు. ఆ సమయంలో అక్కడ మనుషులు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

శాస్త్రీయ సలహాలు పాటిస్తే మేలైన దిగుబడులు



రైతులకు అవగాహన కలిస్తున్న ఏవో సుమంత

రాంబిల్లి: శాస్త్రీయ సలహాలు పాటిస్తే మేలైన దిగుబడులు సాధించవచ్చునని ఏవో సి. సుమంత అన్నారు. దిమిలిలో శుక్రవారం వరి పొలం బడి కార్యక్రమాన్ని నిర్వహించారు. వరి యాజమాన్య పద్ధతులను వివరించారు. వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తల సూచనలు మేరకే ఎరువులు, పురుగు మందులు పిచికారీ చేసుకోవాలన్నారు. యూరియాను అవసరం మేరకే వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు మేఘన, ప్రశాంతి, ఎంపీఈవో రామారావు పాల్గొన్నారు.

మిత్రుని కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందిస్తున్న చందు తదితరులు

రాంబిల్లి: లాలంకోడూరు గ్రామానికి చెందిన కలిగట్ల నాగు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడు కుటుంబ సభ్యులకు చిరంజీవి అభిమాన సంఘం రాష్ట్ర నాయకుడు లాలం చందు అతని బృందం కలిసి రూ. 70వేలు నగదు సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రుత్తల పండు, చీపురుపల్లి తాతాజీ, లాలం రమణబాబు పాల్గొన్నారు.

వరి రైతును ఆదుకోవాలి

నక్కపల్లి : వర్షాభావ పరిస్థితులు ఎదుర్కొన్న నక్కపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు ఎం అప్పలరాజు కోరారు. మండలంలో 5129 ఎకరాలకు గాను కేవలం 1300 ఎకరాల్లోనే వరినాట్లు పడ్డాయన్నారు. తీవ్రమైన వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు వరి నాట్లు వేయలేకపోయారన్నారు. వేసిన నారు ఎండిపోయిందన్నారు. మండలపరిషత్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపించాలని కోరారు.

విద్యాప్రదాయినీ నమోస్తుతే..

- సరస్వతీ అవతారంలో అమ్మవారు
- వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు
- పద్మనాభరాజుపేటలో ఘటాలు, శూలాల మహోత్సవం

యలమంచిలి : దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు యలమంచిలి పట్టణం, మండలంలో ఘనంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం మూల నక్షత్రాన్ని పురస్కరించుకొని అమ్మవారు సరస్వతీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా చిన్నారులకు వారి తల్లి దండ్రులు అక్షరాభ్యాసం చేయించారు. పీఎస్ఆర్ పేట, బయ్యవరం గ్రామంలో దుర్గాదేవి ఆలయంలో అభిషేకాలు హోమాలు నిర్వహించారు. చుట్టు పక్కల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పద్మనాభరాజుపేటలో సాయంత్రం మహిళలు అధిక సంఖ్యలో అమ్మవారి ఘటాలను తలపై పెట్టుకుని హోమగుండం భక్తి శ్రద్ధలతో తొక్కారు. గంప శూలాలు భవానీ భక్తులు శరీరంపై ధరించి హోమ గుండాలు తొక్కి భక్తిని చాటుకున్నారు. అమ్మవారి వేషధారణతో చిన్నారులు దుర్గాదేవి నామస్మరణతో డప్పు వాయిద్యాలు మధ్య దుర్గాదేవి అమ్మవారిని స్మరించారు. కార్యక్రమంలో మొగ్గా బుజ్జి, జెర్రిపోతుల నానాజీ, రాయవరపు వెంకటరావు, జెర్రిపోతుల వెంకట్, తిరుపతిబాబు, గొన్నాబత్తుల గోవిందరావు, కలిగట్ల ఈశ్వరరావు, ఎడ్ల శ్రీనుబాబు, యరబోలు గోవిందరావు, కొలగాని బాబురావు, మొల్లి అప్పారావు, కలిగట్ల శ్రీనుబాబు, కలిగట్ల నానాజీ పాల్గొన్నారు.



శూలాలతో హోమ గుండం తొక్కుతున్న భవానీ భక్తులు



అమ్మవారి ఘటాలతో హోమ గుండం తొక్కుతున్న భక్తులు

వైభవంగా శరన్నవరాత్రులు

ఎస్.రాయవరం : మండలంలో దసరా నవరాత్రులు పురస్కరించుకుని పలు గ్రామాల్లో దుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పెనుగొల్లు శివారు కొత్త సోమిదేవపల్లి గ్రామంలో శుక్రవారం అమ్మవారి సారె ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. భవానీ మాల ధారణ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సారెను సంప్రదాయ బద్ధంగా ఇత్తడి, స్టీలు పాత్రలో ఉంచి ఊరేగింపు నిర్వహించారు. జంగులూరు గ్రామంలో కనక దుర్గమ్మ మండపం వద్ద కుంకుమ, సర్వస్వతి పూజ నిర్వహించారు.

ఘనంగా అంబలం పూజలు

మునగపాక : మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో దుర్గాదేవి అమ్మవారి విగ్రహాల వద్ద అంబలం పూజలు ఘనంగా జరుగుతున్నాయి. దుర్గాదేవి నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివస్తున్నారు. సంతబయిల విశాలాంధ్ర మండపంపై అమ్మవారి విగ్రహాన్ని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ దర్శించుకొన్నారు.

అమ్మవారికి కుంకుమపూజలు

నక్కపల్లి: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మూలా నక్షత్రం సరస్వతీ దేవి అలంకారం కావడంతో అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు, బోనాలు సమర్పించారు. నక్కపల్లి, ఉద్దండపురం, దేవవరం, సిహెచ్ఎల్‌పురం, కాగిత, వేంపాడు, గొడిచర్ల తదితర గ్రామాల్లో అమ్మవారి విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవవరంలో 25వ దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం అష్టోత్తర శతనామార్చన సరస్వతి పూజ, కుంకుమ పూజలు జరిగాయి. అర్చక స్వామి సాయి ప్రణీత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజల్లో గ్రామానికి చెందిన మహిళలు పాల్గొని సరస్వతి పూజ నిర్వహించారు. సిహెచ్ ఎల్‌పురంలో దుర్గా నవరాత్రుల్లో భాగంగా భవానీ దీక్షలు చేపట్టిన భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. కాగిత దుర్గాదేవి ఆలయంలో అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు.



సరస్వతీ విశేష అలంకరణలో దుర్గాదేవి

ఆకట్టుకున్న బొమ్మల కొలువు

యలమంచిలి(అనకాపల్లి రూరల్): దసరా సంస్కృతి, సంప్రదాయాలకు బొమ్మల కొలువులు ప్రతీకలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి అన్నారు. శుక్రవారం రాత్రి యలమంచిలి పట్టణంలోని ఓరుగంటివారివీధి మామిడి టవర్స్‌లో ఉపాధ్యాయ దంపతులు సుసర్ల భాగ్యలక్ష్మి, సూర్యప్రకాష్ ఏర్పాటు చేసిన బొమ్మల కొలువును ఆమె తిలకించారు. ఆమెకు కొలువులో పెట్టిన బొమ్మలు, పురాణ గాథల గురించి సమగ్రంగా వివరించారు నిర్వాహకురాలు భాగ్యలక్ష్మి. వారిని చైర్‌పర్సన్ అభినందించారు. గతంలో బొమ్మల కొలువు చూడడానికి వచ్చే వారు నిర్వాహకులకు ఒక బొమ్మను బహుమతిగా ఇచ్చే సంప్రదాయం ఉండేదని, ఇపుడు కూడా అలా చేస్తే బాగుంటుందని చైర్‌పర్సన్ అభిప్రాయపడ్డారు.



కన్యకాపరమేశ్వరి ఆలయంలో దీప కాంతుల్లో ప్రత్యేక అలంకరణలో అమ్మవారి ఉత్సవ విగ్రహం



బొమ్మల కొలువు తిలకిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి

చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం

యలమంచిలి(అనకాపల్లి రూరల్): అమ్మా..చదువుల తల్లీ సరస్వతమ్మా..నీ దయుంచమ్మా.. మాబిడ్డలకు జ్ఞానభిక్షను ప్రసాదించమ్మా..ఎలాంటి ఆటంకాలు లేకుండా చదువు సంస్కారాలతో చక్కగా ఎదిగేలా ఆశీర్వదించమ్మా..అంటూ శుక్రవారం అమ్మవారిని దర్శించుకున్న భక్తులు మనసారా వేడుకున్నారు. శరన్నవరాత్రుల్లో మూలా నక్షత్రానికి ప్రత్యేక విశిష్టత ఉన్నది. చదువుల తల్లి సరస్వతీదేవి రూపంలో అమ్మవారిగా దర్శనమిచ్చే పవిత్రమైన రోజు. బ్రహ్మచైతన్య స్వరూపిణిగా సరస్వతీదేవిని పురాణాలు వర్ణిస్తున్నాయి. శ్వేత పద్మాన్ని ఆసనంగా అధిష్టించి వీణ, దండ, కమండలం, చేతబూని అమ్మవారు దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీ సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. సంగీత సాహిత్యాలకు సరస్వతీదేవి అధిష్టాన దేవత కావడంతో అమ్మవారి దర్శనం కోసం ఆలయాలు, మండపాల వద్ద బారులు తీరారు. యలమంచిలి పట్టణంలోని దిమిలి రోడ్డు వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆలయం, ఆధ్యాత్మిక గాయత్రీ జ్ఞానపీఠంలో శరన్నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. శుక్రవారం పట్టణానికి చెందిన పలువురు భక్తులు ఇక్కడకు తరలివచ్చి తమ పిల్లలకు అక్షర శ్రీకారాలు చేయించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు నేతి సురేష్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.



యలమంచిలి వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో సరస్వతీదేవి అలంకారంలో అమ్మవారు



దేవవరంలో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

కోటవురట్ల: వాడవాడలా వెలసిన దుర్గమ్మ మండపాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. శుక్రవారం సరస్వతీదేవి అవతారంలో అమ్మవారికి కుంకుమ పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్థానిక శ్రీ గణపతి ప్రయుక్త కనకదుర్గమ్మతల్లి ఆలయంలో అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు బ్రహ్మయ్యశర్మ, గణేష్‌శర్మ, భక్తులు బత్తుల సతీష్, జవ్వాది రాజు, తుమ్మలపల్లి బాబూరావు పిల్లలకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు.



కొత్తసోమిదేవపల్లిలో దుర్గమ్మ సారె ఊరేగింపు



జంగులూరు గ్రామంలో సర్వస్వతి పూజ



అమ్మవారిని దర్శించుకుంటున్న బొడ్డేడ ప్రసాద్



యలమంచిలి వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం



కోటవురట్లలో పిల్లలకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ

మెలిపాకలో జోరుగా అభివృద్ధి



మెలిపాకలో జల్ జీవన్ మిషన్ పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు



నాగులాపల్లిలో సచివాలయం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

మునగపాక : వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక మండలంలోని పలు గ్రామాల్లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. మెలిపాకలో రూ.50లక్షల వ్యయంతో నిర్మించిన జల్‌జీవన్ మిషన్ పథకాన్ని ఎమ్మెల్యే రమణమూర్తిరాజు ప్రారంభించారు. కుళాయిల ద్వారా తాగునీటిని అందించారు. ప్రతి ఇంటికీ కుళాయిల ద్వారా తాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. నాగులాపల్లిలో రూ.48 లక్షలతో నిర్మించిన సచివాలయం, రూ.20 లక్షలతో నిర్మించిన ఆర్‌బీకే, రూ.42 లక్షల వ్యయంతో రెండు చోట్ల నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను ఆయన ప్రారంభించారు. డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార వర్మ, సర్పంచ్‌లు విజయభాస్కరరాజు, జామి చినమ్ములు, వైస్ ఎంపీపీ చిందాడ దేవి, ఎంపీటీసీ మళ్ల కాశీ సురేష్, వైఎస్సార్‌సీపీ సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు జామి రాజు, పార్టీ నేతలు ఉమా మహేశ్వరరావు, బొడ్డేడ బుజ్జి, ముచ్చకర్ల సత్యనారాయణ, పెంటకోట జ్యోతి, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, పార్టీ మండల కన్వీనర్ అచ్చియ్యనాయుడు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కనకలక్ష్మి అప్పారావు, యువజన విభాగం మండల అధ్యక్షుడు వినోద్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు జగన్ పాల్గొన్నారు.

ప్రజలకు ఆరోగ్య భరోసా

ప్రజలకు ఆరోగ్య భరోసా కల్పించిన నేత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని ఎమ్మెల్యే రమణమూర్తిరాజు అన్నారు. వైద్య రంగానికి ఆయన పెద్దపీట వేస్తున్నారన్నారు.మండలంలోని మెలిపాకలో శుక్రవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన సందర్శించారు. విభాగాల వారీగా ఏర్పాటు చేసిన కేంద్రాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.

రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన



కోటవురట్లలో రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న వేదపండితులు

కోటవురట్ల: స్థానిక సంతబయలు వద్ద రామాలయ నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. శుభ ముహూర్తాన రాములోరి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయగా భక్త జనం తరలివచ్చారు. ఈ ఆలయాన్ని టీటీడీ నిధులు రూ.30 లక్షలతో నిర్మించనున్నట్టు గ్రామ పెద్దలు తెలిపారు. భక్తులు ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఒంపోలులో నేడు జగనన్న ఆరోగ్య సురక్ష

మునగపాక: మండలంలోని ఒంపోలు సచివాలయ ప్రాంగణంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం జరుగుతుందని ఎంపీడీవో ఎం.మన్మథ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

గోకులం రైతులను ఆదుకోవాలి



ఎంపీడీవో కార్యాలయం ముందు బైఠాయించిన రైతులు

కోటవురట్ల : మినీ గోకులం పథకం ద్వారా పశువుల షెడ్లు నిర్మించుకున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని విశాఖ డెయిరీ రాజుపేట సంఘ అధ్యక్షుడు సూరిశెట్టి ప్రసాద్, టోల్‌గేట్ నిర్వాహకుడు వేగి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శుక్రవారం రైతులతో కలిసి వారు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. మండల పశు సంవర్ధక శాఖ, మండల పరిషత్, ఉపాధి హామీ పథకం కార్యాలయాలను ముట్టడించారు. తమకు న్యాయం చేయకపోతే కార్యాలయాలకు తాళాలు వేస్తామంటూ హడావుడి చేశారు. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కాశీవిశ్వనాథ రావు, పశు సంవర్ధకశాఖ ఏడీ సింహాద్రప్పడుకు వినతి పత్రం ఇచ్చారు. ప్రసాద్, శ్రీనివాసరావు, రైతులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 2019లో రాజుపేటకు చెందిన 39 మంది రైతులు మినీ గోకులం పథకంలో షెడ్లు నిర్మించుకున్నారని, అయితే షెడ్లకు సంబంధించిన నిధులు, రూ.లక్ష నుంచి రూ.1.50 లక్షలు నేటికీ రైతుల అకౌంట్లలో జమ కాలేదన్నారు. దీనిపై ఏడీ సింహాద్రప్పడు మాట్లాడుతూ 2021లో షెడ్ల నిర్మాణ పనులను సాయి బాలాజీ అనే కాంట్రాక్టరుకు అప్పగించగా అధికారులతో కుమ్మక్కై ప్రభుత్వం విడుదల చేసిన రైతుల నిధులు కూడా స్వాహా చేసినట్టు ఉన్నతాధికారులు గుర్తించారని తెలిపారు. పై స్థాయిలో ఉన్న ఇద్దరు డిప్యూటీ డైరెక్టర్లు, ఓ అధికారి కలిసి కాంట్రాక్టరుతో అవినీతికి పాల్పడినట్టు విచారణలో వెల్లడైందన్నారు. అవినీతికి పాల్పడిన అధికారులను సస్పెండ్ చేయడంతో పాటు కాంట్రాక్టర్‌తో సహా నలుగురిపై జిల్లా అధికారులు క్రిమినల్ కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ప్రస్తుతం ఈ అంశంపై విచారణ జరుగుతోందని అంత వరకు రైతులు ఓర్పు వహించాలని కోరారు. ప్రసాద్, శ్రీనివాసరావు మాట్లాడుతూ అక్రమాలకు పాల్పడిన వారి నుంచి రికవరీ చేసేంత వరకు రైతులు ఆగే పరిస్థితి లేదని, అందరూ అప్పులు చేసి షెడ్ల కోసం డీడీలు తీయడమే కాకుండా నిర్మాణానికి ఖర్చు చేశారన్నారు. వారిని ప్రభుత్వమే ఆదుకోవాలని ఆ నిధులను వెంటనే రైతుల అకౌంట్లలో జమ చేయాలని కోరారు.

ప్రతి పేదవాడికి కార్పొరేట్ స్థాయి వైద్యం



కొప్పుగొండుపాలెంలో వైద్యులకు సూచనలిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

రాంబిల్లి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ప్రజలకు ఆరోగ్య ధీమా దక్కుతుందని ఎమ్మెల్యే రమణమూర్తిరాజు(కన్నబాబు) అన్నారు. రాజుకోడూరు గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు . చంద్రబాబు పాలనలో పీహెచ్‌సీల్లో వైద్యులు, మందులు లేక ప్రజలు నానావస్థలు పడేవారన్నారు. జగనన్న పాలనలో ప్రజల ఆరోగ్యానికి భరోసా దక్కిందన్నారు. ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

అచ్యుతాపురం(అనకాపల్లి) : అచ్యుతాపురం మండలంలోని భోగాపురంలో శుక్రవారం ఎమ్మెల్యే కన్నబాబురాజు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. శిబిరంలో 421 మందికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ పౌష్టికాహార స్టాల్స్‌ని ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.

కోటవురట్ల : పేదలకు వైద్యం భారం కాకూడదనే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సీఎం జగన్ శ్రీకారం చుట్టారని మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు అన్నారు. కైలాసపట్నంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు ఓపీని ప్రారంభించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్‌ను పరిశీలించి బాగుందని కితాబునిచ్చారు. బీపీ పరీక్షించుకుని అక్కడ అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గొప్ప ఆశయంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. పేదలు వైద్యం కోసం కార్పొరేట్ ఆస్పత్రులకు వెళ్లి ఇబ్బంది పడకుండా వారి చెంతకే వైద్య సేవలను పంపిస్తున్నారన్నారు. 7 రకాల వైద్య పరీక్షలతో పాటు 14 రకాల వ్యాధులకు చికిత్స అందిస్తున్నారని, ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సిద్ధాబత్తుల ఉమాదేవి, సర్పంచ్ పెన్నాడ నూకరత్నం, ఎంపీటీసీ శానాపతి రమణ, వైఎస్సార్ సీపీ నాయకులు సిద్ధాబత్తుల సత్యనారాయణ, డీవీఆర్, పెన్నాడ రాంబాబు, డీవీ యువసేన అధ్యక్షుడు చామంతుల శ్రీనివాసు పాల్గొన్నారు.



భోగాపురం ఆరోగ్య సురక్ష శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు



రేవుపోలవరంలో వైద్య శిబిరం



అమలాపురం వైద్య శిబిరంలో బీపీ పరీక్ష చేస్తున్న వైద్యులు

443 మందికి వైద్య పరీక్షలు

పాయకరావుపేట : మండలంలో గల పాల్తేరు గ్రామంలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 443 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యశిబిరానికి హాజరైన రోగులకు శ్రీరాంపురం పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ తులసీ నవీన, డాక్టర్ కిషోర్ కుమార్, డాక్టర్ కె.వి.నాగేంద్ర, డాక్టర్ శిరీష రక్త పరీక్షలు, బీపీ, షుగర్, టైఫాయిడ్, మలేరియా పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. గుండెకు సంబంధించిన సమస్యలు ఉన్నవారికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సిబ్బంది పౌష్టికాహార స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఎంపీడీవో ఎ.సాంబశివరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వైద్య శిబిరంలో శ్రీరాంపురం పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది రోగులకు సేవలు అందించారు.

ఎస్.రాయవరం : ప్రతి పేదవాడికి కార్పొరేట్ స్థాయి వైద్యం అందాలనే ఉద్దేశంతో సీఎం జగన్మోహన్‌రెడ్డి గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వైస్ ఎంపీపీ చోడిపల్లి అప్పన్న అన్నారు. రేవుపోలవరం, కొత్త రేవుపోలవరం గ్రామాలకు రైతు భరోసా కేంద్రం వద్ద శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. పెనుగొల్లు పీహెచ్‌సీ పరిధిలో స్త్రీల, ఎముకల, జనరల్ వైద్య నిపుణులు వైద్య పరీక్షలు నిర్వహించారు. 410 మంది వైద్యపరీక్షలు నిర్వహించుకోగా 14 మందిని పట్టణాసుపత్రులకు తరలిస్తున్నట్టు వైద్యులు వాసంతి తెలిపారు. ఎముకల వైద్య నిపుణులు సురేష్‌కుమార్ 80 మందికి, స్త్రీల వైద్య నిపుణలు 13 మందికి పరీక్షలు నిర్వహించారు. సాధారణ వైద్య పరీక్షలు వైద్యులు షాభాణం, వాసంతి నిర్వహించారు. సర్పంచ్‌లు లోవరాజు, అనూరాధ సహాయ సహకారాలు అందించారు. ఎంపీడీవో రామచంద్రమూర్తి పర్యవేక్షించారు.



కైలాసపట్నంలో బీపీ తనిఖీ చేయించుకుంటున్న మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు

అమలాపురం గ్రామంలో…

నక్కపల్లి : జగనన్న ఆరగ్య సురక్ష ద్వారా కార్పొరేట్ వైద్యం అందుతోందని తహసీల్దార్ అంబేద్కర్, ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. మండలంలో అమలాపురం గ్రామంలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని వారు ప్రారంభించారు. నిరుపేదలందరూ ఈ వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని, శిబిరంలో ఉచితంగా పరీక్షలు నిర్వహించడంతో పాటు ఖరీదైన మందులు అందిస్తున్నారని తెలిపారు. శిబిరానికి హాజరైన 400 మందికి వైద్యులు మురళీకృష్ణారెడ్డి ఏడు రకాల వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. 20 మందిని నెట్‌వర్క్ ఆస్పత్రులకు రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సన్యాసిరావు, ఎంపీటీసీ కృష్ణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక అభివృద్ధికి కోళ్ల పెంపకం దోహదం



కోళ్లను అందజేస్తున్న ఎంపీపీ జయలక్ష్మి

మునగపాక : మహిళల ఆర్థికాభివృద్ధికి కోళ్ల పెంపకం దోహదపడుతుందని ఎంపీపీ మళ్ల జయలక్ష్మి అన్నారు. మునగపాకలో శుక్రవారం వెలుగు కార్యాలయం ఆధ్వర్యంలో 50 యూనిట్ల కోళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఒక్కో యూనిట్ ధర రూ.4వేలు అవుతుందన్నారు. 8 పెట్టలు, 3 పుంజులు, అలాగే 30 కిలోల దాణాతో పాటు మెడిసిన్ అందజేస్తున్నామన్నారు. జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, ఎంపీటీసీలు సూరిశెట్టి రాము, బోడకుర్తి గణేష్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, ఏపీఎం కొండమ్మ, సీసీలు దేవానంద్, విజయ, లలిత పాల్గొన్నారు.